అల్లూరి సీతారామరాజు విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

పేజి నెం. 9

బుధవారం 1, మే 2024

ఎన్డీఏ కూటమి గెలుపుతోనే అరకులో అభివృద్ధి సాధ్యం

అరకు అసెంబ్లీ, లోక్‌సభకు మద్దతుగా సినీనటి ఖుష్బూ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అరకులోయ : ఎన్డీఏ కూటమి గెలుపుతోనే అరకు నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని సినీనటి, బిజెపి నాయకురాలు కుష్బూ సుందర్ పేర్కొన్నారు. అరకు పార్లమెంట్ కొత్తపల్లి గీత, అరకు అసెంబ్లీ పాంగి రాజారావు కూటమి అభ్యర్థుల తరఫున మంగళవారం సినీనటి, భాజపా నాయకురాలు ఖుష్బూ సుందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని భాజపా నాయకురాలు ఖుష్బూ ఓటర్లను కోరారు. అరకు పార్లమెంట్, అసెంబ్లీ కూటమి అభ్యర్థుల తరఫున ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకులోయ మండల కేంద్రంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు కొత్తపల్లి గీత, పాంగి తో పాటు సినీనటి బిజెపి నాయకురాలు కుష్బు స్థానిక మహిళలు ఘనస్వాగతం పలికారు.

ఈ సందర్భంగా సినీనటి బిజెపి నాయకురాలు కుష్బు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలో రావాలని అన్నారు. అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజనులకు సంక్షేమ పథకాలు రద్దు చేసిందని మండిపడ్డారు. ప్రత్యేక డీఎస్సీ ఊసే లేదన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి మద్యంపైనే 20 ఏళ్ల వరకు అప్పు చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ప్రజల ఆస్తులు తాకట్టు పెట్టటానికి సిద్ధమైపోయిందని ఆరోపించారు. గిరిజనుల సప్లై నిధులతో పాటు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిన ఈ ప్రభుత్వం మంత్రంగా ఏదో ఇచ్చి ఎంతో చేశామని గొప్పలు చెప్పుకుంటుందని చెప్పారు. ఈ కపట నాటకాన్ని ఓటు ద్వారా ఎండగట్టాలని చెప్పారు. అనంతరం అరకు అసెంబ్లీ కూటమి అభ్యర్థి పాంగి రాజారావు జనసేన టిడిపి బిజెపి కలిసి కూటమిగా పనిచేస్తున్నది, మేము గెలిస్తే అన్ని కేంద్రానికి చెందిన అన్ని పథకాలు మీకు అందజేసేలా కృషి చేస్తానని చెప్పారు. ఆదివాసి హక్కులు చట్టాలు రిజర్వేషన్లు అమలు కావాలంటే కావాలంటే ఏపీ లో కూటమిని గెలిపించాలని చెప్పారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ జరగాలంటే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అరకు అసెంబ్లీ ఇన్చార్జి దొన్నుదొర, జనసేన నాయకులు, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సచివాలయాలకు వెళ్ళకుండానే పింఛన్లు

కలెక్టర్ ఎం.విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి మే, జూన్ 2024 నెలల్లో సామాజిక భద్రతా పింఛనులు పంపిణీ చేయుట జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. జిల్లాలో 1,27,435 మంది సామాజిక భద్రతా పథకం క్రింద పింఛనులు పొందుతున్నారు, ఐతే ఏ ఒక్కరు కూడా పింఛనుల కోసం సచివాలయాలకు వెళ్ళనవసరం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో 1,08,626 మంది పింఛనుదారులకు వారి వారి ఖాతాలకు జమచేయడం జరుగుతుందని మిగిలిన దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వీల్ చైర్, మంచానికే పరిమితం అయినవారు, డిబిటి పేమెంట్ రిజెక్ట్ అయినవారు తదితర 18,809 మందికి వారి ఇంటి వద్దకే వెళ్ళి పింఛనులు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

బ్రాంచ్ మేనేజర్‌ని సన్మానించిన జిసిసి సిబ్బంది

విశాలాంధ్ర-జికె వీధి: గూడెం కొత్త వీధి గిరిజన కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ కోరాబు వెంకటరమణ పదవి విరమణ కార్యక్రమం జిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చింతపల్లి డివిజనల్ మేనేజర్ డి. దేవరాజు సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువతో కోరాబు వెంకటరమణ సన్మానించారు. తోటి ఉద్యోగస్తులు ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు జీకే వీధి సూపరింటెండెంట్ భద్ర రావు సేల్స్ మెన్ డీలర్స్ జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీల కోసం ఆలోచించేది బీజేపీయే!

అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత

విశాలాంధ్ర-పెదబయలు : ఆదివాసీల సంక్షేమం కోసం ఆలోచించేది భారతీయ జనతా పార్టీయేనని అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత స్పష్టం చేశారు. అందుకే మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన ద్రౌపది ముర్ముకు భారత రాష్ట్రపతిగా అందల మెక్కించారని గుర్తు చేశారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పెదబయలు మండలంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచార సమావేశానికి విచ్చేశారు. అనంతరం అరకు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావుతో కలిసి ఆమె మాట్లాడారు. గతంలో వైసీపీ నుంచి ఎంపీగా గెలిచిన అప్పట్లో కొంతమేరకే అరకు పార్లమెంట్ లో అభివృద్ధి చేయగలిగానన్నారు. ఆదివాసీల కోసం ఆలోచించే బీజేపీ కూటమి అభ్యర్థిగా తనను గెలిపిస్తే త్వరలో గిరిజన ప్రాంతాల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పర్యతం వంటి భారతీయ జనతా పార్టీ మన గిరిజనులకు అండగా ఉంటుందన్నారు. దేశంలో 400పైచిలుకు సీట్లతో కేంద్రంలో నాడు మళ్లీ అధికారంలోకి వస్తున్నామని, రాష్ట్రంలో గిరిజనులకు అందాల్సిన విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందడం లేదని, ఇప్పటికీ డోలీమోతలు తప్పడం లేదని, సొంతింటి కలకు గిరిజనులంతా ఇప్పటికీ దూరంగా ఉన్నారని గీత ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ బిడ్డలు 60నెలలుగా కష్టాలు అనుభవిస్తున్నారని, వచ్చే 60నెలలు సుఖంగా బ్రతకాలంటే ఏపీలో వైఎస్ జగన్‌ను ఓడించాలని ప్రజల్ని కోరారు. ఈ ప్రజా వ్యతిరేక రాక్షస పాలనను అంతమొందించేందుకు పవన్ కల్యాణ్ కంకణం కట్టుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిన వెంటనే జైలుకు గాని ఆస్పత్రికి గానీ, రిహాబిలిటేషన్ సెంటర్‌కు గాని జగన్ వెళ్లడం ఖాయమన్నారు.

కూటమి అభ్యర్థులు గెలుపు కొరకు ప్రచారం

విశాలాంధ్ర-సీలేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్డీఏ అభ్యర్థులు అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత, పాడేరు శాసనసభ ఉమ్మడి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి గెలుపు కొరకు మంగళవారం జీకేవీధి మండలం దారకొండ, గుమ్మిరేవుల, దుప్పులవాడ పంచాయతీల్లో కొమ్ములు వాడ, కుమ్మరిపల్లి, ధారలగుంది, గుమ్మరేవుల, కాకులూరు గ్రామాల్లో వికలాంగుల జీకే వీధి మండల కమిటీ వారి ఆధ్వర్యంలో సంబంధిత గ్రామాల గిరిజనులకు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ వివరించడం ప్రచారం చేయడం జరిగింది. గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలనలో మన నిత్యం వాడుకునే సరుకుల విపరీతంగా పెరిగిపోయి, ధర్మ పరిపాలన అనేది లేదు అన్యాయం అక్రమ అరెస్టులు చెయ్యడం, దౌర్జన్యాలు దోపిడి రాజ్యం, భూకబ్జాలు, ఇసుక దోపిడీ, చెత్తలో కూడా పన్ను వేయడం, కరెంట్ చార్జీలు పెంచుకోవడం, అందుకే బాబు గారిని గెలిపించుకుందాం మన రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకుందామని ప్రజలకు వివరిస్తూ ఇక్కడ కూటమి అభ్యర్థులను మనం గెలిపించుకుందాం అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీకే వీధి మాజీ మండల అధ్యక్షుడు మామిడి బాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, మండల ఉపాధ్యక్షుడు మొట్టడం సూరకర్మా, మాజీ ఎంపీటీసీ పోతురాజు గోవింద, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మాజీ ఎంపీపీ ముర్ల చల్లరావ్, మాజీ సర్పంచ్ ముర్ల నారాయణ, మాజీ సర్పంచ్ సెట్టిపల్లి గోపాల్ రావు, పోతురాజు కృష్ణారావు, తగ్గి బంగారాజు, కంకిపాటి కొత్తన్నదొరల్, తిరుపల్లి మన్మధరావు, బైరెడ్డి సుందర్రావు, మలిశెట్టి పొట్టయ్య, పోతురాజు, దాసు, బూత్ కన్వీనర్ సుగ్గి రాము, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మే 5వరకూ పింఛన్లు పంపిణీ : ఎంపీడీఓ

విశాలాంధ్ర-ముంచింగిపుట్ : అల్లూరి సీతారామరాజు జిల్లా మే ఒకటి నుండి 5వ తారీఖు వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెండు విధాలుగా పంపిణీ చేస్తున్నామని స్థానిక ఎంపీడీవో కె.కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో పెన్షన్ పంపిణీ మొదటిగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుండగా వీరు బ్యాంకుల్లో గాని ఏఈపిఎస్ సర్వీస్ పాయింట్ల వద్ద గాని, బ్యాంకు మిత్రుల వద్ద గాని డబ్బులు డ్రా చేసుకోవచ్చని, ఎవరికైతే బ్యాంకుల్లో వెళ్లి తీసుకోలేని పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందో వారిని నేరుగా సచివాలయ సిబ్బంది ద్వారా డోర్ టు డోర్ పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలం మొత్తంగా 6361 పెన్షన్లకు గాను 5455 పెన్షన్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని, 906 పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కోటి 63 లక్ష 65 వేల రూపాయలను ఖాతాల్లో జమ చేయనుండగా 34 లక్షల రూపాయలు డోర్ టు డోర్ ద్వారా పంపిణీ చేయనున్నారని ఆయన తెలిపారు పెన్షన్ లబ్ధిదారులు ఎవరికి ఖాతాల్లో జమ కానుంది, ఎవరికి ఇంటి వద్ద పంపిణీ కానుంది అన్న సందేహాలు ఉంటే దగ్గరలో ఉంటే సచివాలయంలో తమ యొక్క లిస్టు చూసుకొని తెలుసుకోవాలని ఆయన కోరారు.

అపోహలు పక్కనపెట్టి వైకాపా విజయానికి సహకరించండి

పాడేరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రాజు విజ్ఞప్తి

విశాలాంధ్ర-చింతపల్లి : అపోహలు పక్కనపెట్టి తన విజయానికి సహకరించాలని పాడేరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. మంగళవారం వైఎస్ఆర్సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక వర్తక సంఘం భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పాకా ప్రచారం జరుగుతుందని ఆ ప్రచారం వాస్తవ విరుద్ధమని దానిని పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వ హయాంలోనే 99% లబ్ధిదారులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని, మిగిలిన పథకాలు కూడా మరో మారు తమ ప్రభుత్వం ఏర్పడితే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రతిపక్షాల కుట్రలతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు ఇంటింటికి పింఛన్ పంపిణీ చేయలేకపోవడం జరుగుతుందని, నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు కావాలని అధికార పక్షంపై బురద జల్లుతున్నారని వాటిని తిప్పికొట్టే బాధ్యత వైకాపా నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాలలో ఓటర్లకు ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వైకాపా ప్రభుత్వ మేనిఫెస్టో వైకాపా కొత్త ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. బడుగు బలహీన వర్గాలతో పాటు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా లక్ష్యం అన్నారు. అనంతరం టిడిపి పార్టీ కార్యకర్త షేక్ ఉమర్ వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుషా దేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజర్ వల్లి, సర్పంచ్ దురియ పుష్పలత, ఎంపిటిసి సభ్యులు దాసరి ధారలక్ష్మి (పద్మ), చింతాడ జయలక్ష్మి, నేను సైతం ఫౌండేషన్ వ్యవస్థ పాకులు కునిశెట్టి శివప్రసాద్, జల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అరకు కాంగ్రెస్ అభ్యర్థి శెట్టి గంగాధరస్వామి ప్రచారం

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు.. అల్లూరి జిల్లా సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటువేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డంగి తుఫాన్ కోరారు. దారెల పంచాయితీ కిలగడ పంచాయతీల్లో పలు గ్రామాలలో అరకు కాంగ్రెస్ అభ్యర్థి శెట్టి గంగాధర స్వామి కార్యకర్తలతో ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గిరి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ హయాంలో సంక్షేమ అభివృద్ధినీ ప్రజలకు వివరించారు. సమర్ధవంతమైన నాయకునిగా గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తానని ఆయన కోరారు. ఆంధ్ర రాష్ట్రం విడిన నాటి నుండి నేటి వరకు నేటి వరకు ఏపీకి ప్రత్యేక హోదా విస్మరించిన బిజెపి కేంద్ర ప్రభుత్వానికి తల ఊగి టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కారని విమర్శించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గుర్తించి హస్తం గుర్తుకు గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పి ప్రసాద్, బి గిరి ప్రసాద్, మంగ్గన్న లతో పాటు అధిక సంఖ్యలో కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

కావాల్సిన ప్రాంతం : కొయ్యూరు

సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి

7989138129, 7386603589

రోజువారీ ఖర్చుల వివరాలు పక్కాగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఎన్నికల పోటీలోఉన్న అభ్యర్థులు రోజువారీ ఖర్చుల వివరాలు పక్కాగా నిర్వహించాలని పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గురు కరణ్ సింగ్ అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వ్యయ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యయపరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, వ్యయరిజిస్టర్లు అందించడం జరిగిందని, వాటిలో రోజువారీ జరిగే ప్రతి ఖర్చును పొందుపర్చాలన్నారు. వ్యయ రిజిస్టర్లను అనుబంధంగా ఎన్నికల వ్యయ విభాగం ప్రతి అభ్యర్థి ఖర్చులను పరిశీలించి షాడో రిజిస్టర్లో నమోదు చేస్తుందని చెప్పారు. ఈ రెండు రిజిస్టర్లలో అంశాలు సరిపోలాలని ఆయన పేర్కొన్నారు. వ్యయ రిజిస్టర్లను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధిగా నిర్దేశిత నమూనాలో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. వ్యయరిజిస్టర్ నిర్వహించక పోవడం, లెక్కలు చూపక పోవడం వలన సెక్షన్ 10ఏ క్రింద అనర్హులు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వ్యయ రిజిస్టర్ నిర్వహణకు అవగాహన కలిగిన వ్యక్తిని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి అంశాన్ని తీవ్రంగా పరిగణించి పొందుపరచాలని, ఎన్నికల వీడియో వ్యూయింగ్ బృందాలు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అన్నారు. ఎన్నికల కోసం మాత్రమే ప్రారంభించిన ప్రత్యేక బ్యాంక్ ఖాతా నుండి వ్యయం చేయాలని, పది వేలు రూపాయలు కంటే ఎక్కువ ఖర్చుకు విధిగా చెక్కు రూపంలో చెల్లించాలని ఆయన చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ కూడా ఖర్చులో జమ అవుతుందన్నారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, సమన్వయ అధికారి కె రాబర్ట్ పాల్, వ్యయ విభాగం నోడల్ అధికారి పి శ్రీరామమూర్తి, ఆర్ రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు వ్యయ రిజిస్టర్లను పరిశీలన చేయించుకోవాలి

పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్

విశాలాంధ్ర-సీతంపేట : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వ్యయానికి సంబంధించిన వ్యయ రిజిస్టర్లను పరిశీలన చేయించుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్ అన్నారు. మంగళవారం ఆయన పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బృందాలతో ఆర్వో శుభం బన్సల్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యయ రిజిస్టర్లో అభ్యర్థి ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మే 2, 6, 11 తేదీల్లో వ్యయ రిజిస్టర్ల పరిశీలన ఉంటుందని, ఆ రోజుల్లో తప్పనిసరిగా పరిశీలన చేయించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బృందాలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలందించిన ఘనత వైసీపీదే..

సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో సాలూరు నియోజకవర్గం మక్కువ మండలం-దబ్బగెడ్డ గ్రామం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర తెలిపారు. ఈ రోజు దబ్బగెడ్డ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఆయన నిర్వహించారు. ప్రతి గడపగడపకు వెళ్లి 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ పేదలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి రావాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను, అరకు పార్లమెంటు సభ్యురాలు తనూజారాణి గారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వవ్వల పకీరునాయుడు వవ్వల రమణ బత్తుల కృష్ణ సాయి రౌతు హరి తదితరులు అచ్చెంనాయుడు జోగి నాయుడు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ జోనల్ అధికారి పి.హెచ్.సి సందర్శన

విశాలాంధ్ర-బెలగాం : వైద్య ఆరోగ్యశాఖ జోనల్ అధికారి శాంతిప్రభ మంగళవారం పార్వతీపురం మండలం బందలుప్పి పి.హెచ్.సి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రికార్డులను, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతున్నటువంటి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు వున్న వారు, వయోవృద్ధులు వారి ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలు సూచనలు చేశారు. అదే విధంగా ల్యాబ్ పరీక్షలు చేయు సిబ్బందికి పలు సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యులు డా. తిరుమల ప్రసాద్, ఇ.ఓ తిరుపతి, శ్రీరాములు, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

కురుపాం అసెంబ్లీ బరిలో ఏడుగురు అభ్యర్థులు

విశాలాంధ్ర-కురుపాం : 2024సాధారణ ఎన్నికలు కురుపాం అసెంబ్లీ నియోజకవర్గం బరిలో నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం ఏడుగురు అభ్యర్థులు ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి వి.వెంకట రమణ ప్రకటించారు. నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన సమయంలోపల స్వతంత్ర అభ్యర్థి నిమ్మక జయరాజు నామినేషన్ ఉపసంహ రించుకోగా ఏడుగురు అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నున్నారని వారికి ఎన్నికల సంఘం ద్వారా గుర్తులు కూడా కేటాయించామని తెలిపారు. తెలుగు దేశం పార్టీ అభ్యర్థి తోయక జగదీశ్వరి (సైకిల్) వైఎస్సార్ అభ్యర్థి తాగంటి పుష్ప శ్రీవాణి (ఏసుగు) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి (సీలింగ్ ఫ్యాన్) స్వతంత్ర అభ్యర్థి తాగంటి శ్రీహరి నాయుడు (ఎయిర్ కండిషనర్) స్వతంత్ర అభ్యర్థి అద్దాకుల గీతా రాణి (హాకీ %ు% బాల్) స్వతంత్ర అభ్యర్థి మోసూరు నాగభూషణం (బెలూన్) సిపిఎం పార్టీ అభ్యర్థి మండంగి రమణ (సుత్తి కొడవలి నక్షత్రం) కేటాయించినట్లు తెలిపారు.

అరకు పార్లమెంటుకు పోటీలో ఉన్న ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు వీరే

విశాలాంధ్ర-పార్వతీపురం: అరకు పార్లమెంటుకు పోటీలోఉన్న అభ్యర్థులు 13మంది మాత్రమేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారైన పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పలనరస పాచిపెంట (సిపిఎం), ఆయుష్ లహిరివరం (బిఎస్‌పి), కొత్తపల్లి గీత(బిజెపి), గుమ్మ తనూజారాణి (వైఎస్ఆర్‌సిపి), చంటి బద్నాన(జై భారత్ నేషనల్ పార్టీ),ఎం రాజబాబు(భరత్ ఆదివాసీ పార్టీ),రాంబాబు జల్లు(తెలుగు రాజ్యాధికార సమాజ్ పార్టీ) ఉయ్యక నిరీక్షణ్- చెంచు (ఇండియా ప్రజా బంధు పార్టీ) అతిథి (స్వతంత్ర అభ్యర్థి), నిమ్మక జయరాజు (స్వతంత్ర అభ్యర్థి), మండల గిరిధరరావు(స్వతంత్ర అభ్యర్థి), రంజిత్ కుమార్ పాలక(స్వతంత్ర అభ్యర్థి), సామిరెడ్డి బాలకృష్ణ(స్వతంత్ర అభ్యర్థి) పోటీలో ఉన్నారని తెలిపారు. బ్యాలెట్ పత్రంలో ఇదే వరుసలో ఉండే వీరందరికీ గుర్తులు కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు కేటాయించామని చెప్పారు.

పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థులు...

పార్వతీపురం అసెంబ్లీ స్థానానికి పోటీలోఉన్న అభ్యర్థులు 8మంది మాత్రమేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారైన పార్వతీపురం ఆర్డీఓ కె. హేమలత ఒకప్రకటనలో తెలిపారు. అలజంగి జోగారావు (వైఎస్ఆర్‌సిపి - సీలింగ్ ఫ్యాన్), కుప్పిలి వెంకటరమణ (బిఎస్ పి-ఏనుగు), బత్తిన మోహనరావు ఇండియా నేషనల్ కాంగ్రెస్ - హస్తం), బోనెల విజయ చంద్ర(టీడీపి - సైకిల్), గుంట జ్యోతి (జైభీంరావుభారత్ పార్టీ - కోటు), పొట్నూరు కిరణ్ కుమార్ (జై భారత్ నేషనల్ పార్టీ-బ్యాటరీ టార్చ్), ఉదయభాను గర్భాపు (స్వతంత్ర అభ్యర్థి-రింగు) గర్భాపు మోహనరావు (స్వతంత్ర అభ్యర్థి - చెప్పల్స్) పోటీలో ఉన్నారని ఆమె తెలిపారు. బ్యాలెట్ పత్రంలో ఇదే వరుసలో ఉండే వీరందరికీ గుర్తులు కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకే కేటాయించా మని చెప్పారు. ఇదిలా ఉండగా పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం నియోజకవర్గంలో ఏడుగురు, పాలకొండ నియోజకవర్గంలో ఏడుగురు, సాలూరు నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు పోటీలోఉన్నట్లు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. అరకు పార్లమెంటు పరిధిలో 13 మంది ఎంపీ అభ్యర్థులు పోటీలో ఉన్నారని చెప్పారు.

మే నెల పింఛన్ల పంపిణీపై సర్వత్రా ఆందోళన

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : మే నెలలో పింఛన్ల పంపిణీపై సర్వత్రా చర్చనీయాంశంగా కనిపిస్తోంది. 45డిగ్రీల వేడిలో బ్యాంకులకు వెళ్ళి పింఛన్ తీసుకోవాలని చెబుతున్న అధికారుల ఆదేశాలు పట్ల సర్వత్రా ఆందోళన చెందుతున్నారు. ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకుఇంటింటికి వచ్చి పింఛన్లు ఇచ్చే చర్యలు తీసుకోవాలి తప్ప 20శాతం మందికి నేరుగా, మిగిలిన 80శాతం మందికి బ్యాంకుఖాతాలో జమఅవుతాయని ప్రభుత్వం ప్రకటనలు చేయటం టీవీలలో చూడటం ,సచివాలయం సిబ్బంది చెప్పడంతో వృద్ధులలో టెన్షన్ పెరుగుతుంది. తమకున్న బ్యాంకు ఖాతాలలో 75శాతం లావాదేవీలు జరగక డెడ్ అయిపోయి ఉంటాయని, ఫించన్ డబ్బులు పడితే వెంటనే తీసుకునే అవకాశం లేదని పలువురు వృద్ధులు,మహిళలుఅభిప్రాయపడ్డారు. మరికొంతమంది తమ ఫించన్ డబ్బులు ఆధార్ కార్డు అనుసంధానం వల్ల పోస్టాఫీస్ ల్లో వేస్తారా, బ్యాంకు ఖాతాలలో ఎక్కడ వేస్తారో అని టెన్షన్ పడుతున్నారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటలలోపు బయటకు వెళ్ళే తిరిగి ప్రాణంతో వస్తామా లేదో తెలియని పరిస్థితిలో ఇప్పుడు వృద్ధులకు,వికలాంగులకు,మహిళలకు ఇటువంటి పరిక్షలు పెట్టడం సమంజసమేనా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఏప్రిల్ నెలలో ఇచ్చే పింఛను కూడా సచివాలయం సిబ్బంది ఇంటింటికి వచ్చి ఒకటి రెండు రోజులు ఆలస్యమైనా పరవాలేదుకానీ నేరుగా అందరికీ అందజేయాలని వారు ప్రాధేయ పడుతున్నారు. మాయదారి ఎన్నికలు వచ్చాయికాని ఎన్ని ఇక్కట్లు పెడుతున్నారని వారిమాటల్లో ఆవేదన గమనార్హం. వృద్ధులకు వికలాంగులకు అందజేసే పింఛన్లు పునరాలోచన చేయాలని,అందరికీ నేరుగా ఇళ్ళకువచ్చి అందజేసినసరే లేదంటే సచివాలయానికివెళ్లి తీసుకోవడానికి కూడా తాము సిద్ధమే కానీ బ్యాంకు ఖాతాలలోవేసి తమప్రాణాలను తీయవద్దు మహాప్రభో అని వారు ప్రాధేయపడుతున్నారు.

గిరిజన బాలిక అదృశ్యం

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని జి. శివడ వలస పంచాయతీ, మంధురవలస గ్రామానికి చెందిన మండంగి కావ్య (అంగర్ జగన్నాథం), వయస్సు 16 సంవత్సరాలు ఆమె తేది 25.04.2024 దిన రాత్రి నుండి కనిపించటలేదని. తే 29.04.2024 దిన బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నీలకంఠపురం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేస్ నమోదు చేసి నట్లు ఎస్ ఐ నీలకంఠ రావు తెలిపారు. కావున తప్పిపోయిన అమ్మాయి యొక్క సమాచారం ఎవరికైనా తెలిసినట్లైతే%ు% నీలకంఠ పురం పోలీస్ స్టేషన్ ఫోన్ 6281897578కు తెలియచేయాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి మరోసారి ఆశీర్వదించండి

వైఎస్ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తురాజు

విశాలాంధ్ర-కురుపాం : నాలుగున్నర సంవత్సరాలు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన లో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, గడపగడపకూ అందిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థు లను ఆశీర్వదించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు కోరారు.మంగళవారం కురుపాం మేజర్ పంచాయితీ లోని గాంధీనగర్,నెయ్యల వీధి, నాయుడు వీధి లలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.వైసీపీ నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. కూటమి అధికారంలోకి వస్తే వచ్చేందుకు చేసే మోసపూరిత హామీ పథకాలను నమ్మి మోసపోవద్దని అన్నారు.మరోసారి మీ ఆశీర్వాదమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు, వైసీపీ నాయకులు షేక్ నిసార్, ఆదిల్ , తదితరులు పాల్గొన్నారు.

ఈవీయం యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలి : ఆర్వో శుభం బన్సల్

విశాలాంధ్ర-సీతంపేట : ఈవీయం యంత్రాలు, వాటి పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ అన్నారు. మంగళవారం పాలకొండ నియోజకవర్గంలోని సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఈవీయం ల కమీషనింగ్ చేసి, ఓటింగ్ కి సిద్ధం చేయడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని, కాబట్టి శిక్షణలో అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలుంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట, పాలకొండ తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు హెచ్‌బీపై శిక్షణ

విశాలాంధ్ర-కూనవరం : చింతూరు డిప్యూటీ డీ ఎంఅండ్ హెచ్‌వో డా.పుల్లయ్య ఆదేశాల మేరకు కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్ పీ సచివాలయం ఏఎన్ఎంలకు మంగళవారం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌బీ శాతం తెలుసుకునే అంశాలపై ప్రతీ ఒక్కరికీ ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూనవరం సీహెచ్ సీ సూపరింటెండెంట్ డా. కె.మహేష్‌బాబు ట్రైనర్‌లు పాల్గొన్నారు.

కోటికపెంటలో వైసీపీ నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలం కోటికపెంట పంచాయతీ కోడికాళ్ళవలస, గరేళ్ళవలస గ్రామాల్లో సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ఇంటి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరలా జగన్ ని సీఎం చేయాలని, జగన్ కు, వైసీపీ అభ్యర్థి పీడీక రాజన్నదొరకు ప్రజలు మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి ప్రచారం

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలోని పెద్ద ఊటగడ్డ గ్రామంలో సాలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి మంగళవారం మధ్యాహ్నం సార్వత్రిక ఎన్నికలు ప్రచారం చేస్తుండగా వడదెబ్బకుగురై సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పార్టీ శ్రేణులు అర్ధాంతరంగా ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేశారు. అనంతరం సంధ్యారాణిని సాలూరుకు తరలించారు. ఈకార్యక్రమంలో మక్కువ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు సీనియర్ నాయకులు మామిడి ప్రసాద్ నాయుడు బొంగు వాసుదేవరావు గౌరీ శంకర్ చింతల తవిటి నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు భూషణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఎన్నికల శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలి: ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై ఎం .రాజేష్ తెలిపారు. మండలంలోని కాశాపేట గ్రామంలో అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి గూర్చి వివరించారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి గొడవలు జరిగిన, తగాదాలు జరిగిన కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా గ్రామస్తులు పాటించి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కును వేయడం మన సామాజిక బాధ్యతని, ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వేసేలా పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ, సబ్ డివిజన్ ఏఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇతర అధికారుల ఆదేశాలమేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగు ప్రశాంతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. తప్పనిసరిగా ఎన్నికల నియమావళి పాటించి ప్రతిఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే బైండోవర్ పలువురిపై పెట్టామని శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు అంతా సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: నేడు రాజవొమ్మంగిలో జరిగే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చెక్కల రాజకుమార్ మంగళవారం పిలుపునిచ్చారు, స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాజకుమార్ మాట్లాడారు, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో గిరిజనులు, కార్మికులు, మహిళలు, దళితులు, మైనారిటీల హక్కులకు రక్షణగా ఉండే అనేక చట్టాలను రద్దుచేసి నిరంతరం ఆరెస్సెస్ ఎజెండాను అమలుచేస్తూ దాడులకు పాల్పడు తుందని విమర్శించారు, రాజవొమ్మంగి

మండలంలో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతనం 26వేలు అమలుచేయాలని,కార్మిక చట్టాల ప్రకారం పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులందరికి సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు,మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, గిరిజన వ్యతిరేక విధానాలకు విస్తృత పోరటాలతోనే సమాధానం చెప్పాలన్నారు, దురదృష్టవశాత్తు రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలలో ఎవరికి ఓటేసినా రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీకి ఓటేసినట్లేనని ఎద్దేవా చేశారు,ఎన్నికల అనంతరం హక్కులకై జరిగే పోరాటాలకు మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని, అసంఘటిత రంగం,అలాగే భవన నిర్మాణ రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజవొమ్మంగిలో జరిగే కార్యక్రమానికి కార్మికులందరూ ఈ నెల 1న స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం తప్పనిసరిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు గొల్లపిల్లి ప్రసాదు,తురంగి కృష్ణ, మోర్తా అప్పారావు, సిగిరెడ్డి వీరబాబు,నాగు, పలివేల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా వైద్య వృత్తిని సక్రమంగా నిర్వహించి ఉద్యోగానికి జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు వన్నె తెచ్చారని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. పార్వతీపురం మన్యంజిల్లా ఏర్పడిన తరువాత మొదటి వైద్య ఆరోగ్య శాఖాధికారిగా పదవీ బాధ్యతలు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ చేసిన జగన్నాథ రావుకు లయన్స్ క్లబ్ లో వైద్య ఆరోగ్యశాఖఅధికారులు, వైద్య సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ జగన్నాథరావును సత్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లాలో మంచి అధికారులలో జగన్నాథరావు ఒకరన్నారు. జిల్లాలోవైద్యఆరోగ్య కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. అభా ఐడిల నమోదులోనూ, ప్రిజమ్ 10 కార్యక్రమం విజయవంతం చేయడంలోనూ, రక్త హీనత నివారణ, ఇమ్యూనైజేషన్ శత శాతం సాధించడంలోనూ, వైద్య ఆరోగ్య శాఖ ఇతర కార్యక్రమాలు అమలులో చిత్తశుద్ధితో పనిచేసి జిల్లా మంచి స్థానంలో ఉండుటకు తోడ్పడ్డారరన్నారు. జగన్నాథ రావు అనుభవం, వృత్తిపట్ల అంకిత భావం యువతరం స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మంచి సేవలు అందించాలని ఆయన కోరారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బగాది జగన్నాథరావు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహణలో జిల్లా కలెక్టర్ అందించిన సహకారం మరువలేనిదన్నారు. తన సుదీర్ఘ ఉద్యోగ జీవితం సంతృప్తిని, తీపిగుర్తులను అందించిందన్నారు. ఉద్యోగప్రస్థానం మొదటిలో అతిసార కేసులు అధికంగా నమోదు అయ్యేవని, రాత్రిపగలు సేవలు అందించి ప్రాణాలు కాపాడటం మరపురాని సంఘటనలన్నారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలులో తన సేవలు గుర్తించి వినియోగించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. తనకు కుటుంబసభ్యుల సహకారం, అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు డా.రామ గిడ్డయ్య, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా బి.వాగ్దేవి, మలేరియా జోనల్ అధికారి శాంతిప్రభ, కెజిహెచ్ ఆర్ఎంఓ డా. ధవళ భాస్కరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారులు డా.కొయ్యాన అప్పారావు. ప్రకాష్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా ఎం వి ఆర్ కృష్ణాజీ, విశ్రాంత డిఎంహెచ్ఓ డా ఎస్ తిరుపతిరావు, ఐఎంఎ అధ్యక్షులు డా యాళ్ళ వివేక్, రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం శ్రీరాములు, కర్షక మహర్షి ఆసుపత్రి వ్యవస్థాపకులు డా.డి రామ్మోహన్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు డా.పార్వతి, డా.శివకుమార్, డా. మంతిని వినోద్ కుమార్, డా.టి జగన్ మోహనరావు, ఎపిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆర్.ఎస్. కిషోర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కలిగి ఉన్నా, క్రయవిక్రయాలు చేపట్టినా తప్పవు

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ రాజు

విశాలాంధ్ర-చింతపల్లి : అక్రమ మద్యం కలిగి ఉన్నా, క్రయ విక్రయాలు చేసిన కఠిన చర్యలు తప్పవని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో చింతపల్లి శాఖ ఇన్స్పెక్టర్ వై రాజు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తమ శాఖ అల్లూరి జిల్లా ఉన్నతాధికారి ఎస్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ వివిఎస్ఎస్ శేఖర్ బాబు ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం, స్థానిక సిబ్బందితో కలిసి జీకే విధి మండలం దారకొండ గ్రామంలో నిర్వహించిన దాడులలో 295 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు అందుకు బాధ్యులైన గ్రామానికి చెందిన నాగం శంకర్రావు నాగం దారాలు అనే ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సైలు శేఖరం, దస్తగిరి లతోపాటు స్థానిక ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య, డంపింగ్ యార్డు సమస్యలపై పరిష్కరించని వైఎస్ఆర్‌సీపీ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం పురపాలక సంఘంలో చెత్తపన్ను వసూలు చేయడం తప్ప త్రాగునీరు, డంపింగ్ యార్డు తదితర సమస్యలు పరిష్కారం చేసిన దాఖలాలు లేవని పట్టణ వార్డుమెంబర్లు కోలా మదు, టి. వెంకటరమణ, గౌరునాయుడు తదితరులు తెలిపారు. మంగళవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్రపార్టీ ఆదేశాలు మేరకు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కొత్తగా నియోజకవర్గ పరిశీలకులుగా బొడ్డు పైడిరాజును టీడీపి నియమించగా అతన్ని పరిచయం చేశారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయంలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. గత ఐదేళ్లుగా పార్వతీపురం పురపాలక సంఘంలో జరిగిన అభివృద్ధి ఏమీలేదన్నారు.టీడీపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప చేసింది యేమీలేదన్నారు.చెత్త పన్ను వసూలుపై ఉండే శ్రద్ధ త్రాగునీటి సరాపరా పై లేదన్నారు.నియోజకవర్గం పరిశీలకులు పైడిరాజు మాట్లాడుతూ మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపి ఉమ్మడి పార్టీల ఆద్వర్యంలో విడుదల చేసిన మ్యానిఫెస్టో పట్ల అన్నివర్గాలు ఎంతో ఆనందంగా ఉన్నాయని చెప్పారు. అన్నివర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి మ్యానిఫెస్టో ఎంతో మేలుచేస్తుందన్నారు.నియోజక వర్గంలో ఎక్కడ అభివృద్ధి ఉందని ప్రశ్నించారు.పట్టణంలో త్రాగునీరు లేకపోయినా మద్యం ఏరులా పారుతుందన్నారు.ఈకార్యక్రమంలో పార్వతీపురం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, మజ్జి వెంకటేష్, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు పాలకొండ రాజశేఖర్, బీజేపీ అధ్యక్షుడు ప్యారిరాజు, టీడిపి మీడియా కో ఆర్డినేటర్ వంగల దాలినాయుడు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు

నేర సమీక్షా సమావేశంలో జిల్లాఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీపాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మాసాంతపు నేర సమీక్షా సమావేశంను నిర్వహించారు. పెండింగులో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సిఆర్పిసి కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు మరియు ఇతర కేసులను సమీక్షించారు.పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్థుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీసు అధికారులతో ఆరాతీశారు. కేసుల ఫైల్స్, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలుసూచనలను తెలియజేసి దిశా నిర్దేశాన్ని చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా 13 రోజుల కాలవ్యవధిఉన్నందున శాంతియుతంగా జరిపించేలా ప్రణాలికలను సిద్ధం చేసుకోవాలని, అందరం ఇప్పటి నుండే సిద్ధంగా ఉండాలన్నారు.ఎన్నికలు సజావుగా సాగేందుకు ముందుగానే సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతాలను సెక్టారుల ప్రకారం విభజించి ప్రత్యేక అధికారులను నియమించి, అక్కడ అనుసరించవలసిన కార్యాచరణ గురించి చర్చించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈనేరసమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ దిలీప్ కిరణ్ , పార్వతీపురంఏ ఎస్పి సునీల్ షరోన్,దిశా డిఎస్పి ఎస్.ఆర్.హర్షిత, పాలకొండ సబ్ డిఎస్పీ కృష్ణారావు, ఎస్సి ఎస్టి సెల్ డిఎస్పి మురలీధర్,ఏఆర్ డిఎస్పి వెంకట అప్పారావు,ట్రైనీ డిఎస్పీ ఎస్.ఎమ్డి.అజీజ్ ఎస్బీసిఐలక్ష్మణ రావు,డి.సి.ఆర్.బి. సిఐ బి.ఎం.డి.ప్రసాదరావు, ఏఆర్ ఆర్ఐ శ్రీరాములు, శ్రీనివాసరావుతో పాటు జిల్లాలోని సిఐలు,ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పదవీ విరమణచేసిన ఉద్యోగులను సత్కరించిన జిల్లా ఎస్పీ : జిల్లాపోలీస్ శాఖలో ఏఎస్ఐలుగా విధులు నిర్వహించి పదవీవిరమణచేసిన వి.వి.ఎస్.ఆర్.శర్మ, (ఏఎస్ఐ-146,)స్పెషల్ బ్రాంచుకు చెందిన యాకోబ్ (ఏఎస్ఐ-134,)పార్వతీపురం ట్రాఫిక్ కు చెందిన వై.మోహనరావు, (ఏఎస్ఐ -158) లను జిల్లా పోలీస్ కార్యాలయంలోఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీఓ.దిలీప్ కిరణ్ తో కలిసి ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడి దుస్సాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి పదవీవిరమణశుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించడం అంటే ఏ సమయంలో ఎక్కడ విధులు నిర్వర్తించాలో కూడా

తెలియని స్థితిలో ఉన్నప్పటికీ, కుటుంబంలో కొన్ని ముఖ్యమైన వేడుకలకు హాజరు కానప్పటికీ, కుటుంబ సభ్యులకు సరైన సమయం కేటాయించలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ నిబద్ధతగా 33 సంవత్సరాల పైబడి ఒక్కొక్కరు విశిష్ట సేవలు అందించారు. ఇంత సుదీర్ఘకాలం ఆరోగ్యంగా, ఆనందంగా, ఎలాంటి రిమార్కు లేకుండా విధులు నిర్వర్తించడం సర్వసాధారణమైన విషయం కాదు. ఇంతటి సేవలందించిన మీ యొక్క సేవలను జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా గుర్తుంచుకుంటుందని, పదవి విరమణ అనంతరం మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేటాయిస్తూ, ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని ఎస్పీ తెలిపారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన పేగా పంచాయతీ లో దొంగల జగ్గారం మరియు పావురాలంక గ్రామం లో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవిని, అరకు పార్లమెంట్ ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ని గెలిపించాలని ఇంటింటికి ఎలక్షన్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఏపీ మండల పార్టీ అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి (చిటిబాబు) తెలుగు యువత అధ్యక్షులు సురేష్ చౌదరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుపులేటి సాల్మన్ రాజు పెగ, ఏడుగురాళ్లపల్లి యూనిట్ ఇన్చార్జి చిట్టిబాబు, సత్యం గారు జగ్గరం గ్రామా నాయకులు జనసేన యూత్ సభ్యులు. వినోద్ తదితరులు భారీ గా పాల్గారు.

కొత్తపల్లి గీత ప్రచార పర్యటనకు అరకు విచ్చేసిన ప్రముఖ సినీ నటి ఖుష్బూ

అరకులో భారీ జనసందోహం మధ్య ప్రారంభమైన ఎన్డీఏ ఉమ్మడి పార్టీల రోడ్ షో

విశాలాంధ్ర-అరకు: మంగళవారం నాడు అరకులో భారీ జనసందోహం మధ్య ప్రారంభమైన ఎన్డీఏ ఉమ్మడి పార్టీల అభ్యర్థులకు మద్దత్తుగా రోడ్‌షోలో ప్రముఖ నటి ఖుష్బూ పాల్గొన్నారు. రోడ్డు పొడవునా అరకులో దింశా నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో ఆదివాసీ గిరిజనులు స్వాగతం పలికారు. గిరిజనులతో కలసి రోడ్డుపై థింసా నృత్యంలో సినీనటి ఖుష్బూ, ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు గెలుపుకు మద్దతుగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ,ప్రముఖ సినీ నటి ఖుష్బూ సుందర్ ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా రోడ్ షో లో ఖుష్బూ మాట్లాడుతూ అరకు వచ్చి చాలా సంవత్సరాలు దాటిన ఇక్కడ ఎలాంటి అభివృద్ధి కనిపించలేదని 2035 వరకు జగన్ కు అవకాశమిస్తే అభివృద్ధి చేస్తారట 5 సంవత్సరాలు ఏం చేశాడని ప్రశ్నించారు., 2047లో వికషిత్ భారత్ ద్వారా భారత దేశ అభివృద్ధికి మోది పాటుపాడుతున్నారన్నారు. కొవిడ్ సమయంలో కేవలం 6 నెలల్లో వ్యాక్సిన్ అన్నిదేశాలకు పంపించిన ఘనత మోది కె దక్కుతుండని అన్నారు. చివరకు జగన్ చెల్లి కూడా బయటకు వచ్చి విమర్శలు చేశారని. అరకు అభివృద్ధికి కమలం గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థన చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ ప్రముఖ నటి ఖుష్బూ మా గెలుపుకు మద్దతుగా అరకు పర్యటనకు రావడం ఆనందంగా ఉందని, తమిళనాడులో సినీనటి ఖుష్బూ సుందర్‌ను ప్రజలు ఎంతగానో అభిమానిస్తారని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుగా ఉన్నారని తెలిపారు. సర్పంచ్ అకౌంట్లలో నిధులు లేకుండా చేశారనీ ,400 పైన పార్లమెంట్ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తున్నామన్నారు. పవన్‌కళ్యాణ్ వ్యతిరేక ఓటు చీలకుండా చేశారన్నారు. అరకులో బీజేపీ కి రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అరకు ఎమ్మెల్యే అభ్యర్థి పాంగి రాజారావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సన్నబియ్యం ఇస్తానని మాట తప్పారన్నారు. గిరిజనులు నిరుద్యోగులుగా మిగిలి పోయారనీ, అరకులో రెండు ఓట్లను బీజేపీకి వేయాలని కోరారు.

రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ సాధుపాకల చిసదారాలమ్మ గుడి వద్ద భారీ వృక్షం మంగళవారం రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దారకొండ గుమ్మిరేవుల రోడ్డు మార్గం స్తంభించిపోయింది. ఈ మార్గం ద్వారా అనేకమంది ఉద్యోగస్తులు ప్రయాణం చేస్తుంటాయి. ఈ భారీ వృక్షం కరెంటు వైర్ల మీద పడటం వలన మంటలు వస్తున్న సమయంలో స్థానికులు కరెంటు సబ్ స్టేషన్‌కు ఫోన్ చేసి తెలియజేశారు. వెంటనే కరెంట్ ఆఫ్ చేసి గుమ్మిరేవుల వరకు విద్యుత్‌ను పునరుద్దరించారు.

ప్రభుత్వ రంగానికి రక్షణ వామపక్షాలతోనే...

చలసాని శ్రీనివాసరావు, కె.విజయరావు, సిపిఎం నేతలు

విశాలాంధ్ర-కురుపాం : వామ పక్షాలును గెలిపిస్తేనే ప్రభుత్వ రంగానికి రక్షణ ఉంటుందని భారత రాజ్యాంగ పరి రక్షణ వేదిక కన్వీనర్ కె.విజయరావు, విభజన హామీల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలసాని శ్రీనివాసరావు సంయుక్తంగా పేర్కొన్నారు. కురుపాం రావాడ జంక్షన్ లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ఇండియా వేదిక బలపరచిన కురుపాం నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ , అరుకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనరస అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రసంగించారు. ప్రజల కోసం పోరాటం చేసే వాళ్లకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కోసం పోరాటం చేసే వారిని ఎన్నుకుంటారో ప్రజలు మభ్యపెట్టి మోసగించే బిజెపి దాని పొత్తు తొత్తు పార్టీలను ఎన్నుకుంటారో తేల్చుకోవాలన్నారు. అంబేద్కర్ సారథ్యంలో మేధావులంతా కలిసి ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని, నేడు వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని చెప్పారు. ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధ్ల శ్రీనివాసరావు రిటైర్డ్ ఐఏఎస్, అప్పలనాయుడు రిటైర్డ్ ప్రొఫెసర్, అజయ్ శర్మ ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె .సుబ్బారావమ్మ , సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి గంగు నాయుడు, కోలక అవినాష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు,